### బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను
# విజయవంతం చేయాలి




**ఐనవోలు, నవభూమి :** బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల సభను విజయవంతం చేయాలని మంత్రి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ఐనవోలు మండలం పంథిని గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి, ఐనవోలు, వర్ధన్నపేట మండల ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి ఎర్రబెల్లి హాజరయ్యారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తపై ఉందని, సుమారు మూడు మండల నుంచి 20 వేలకు పైగా జనం తరలాలని ఆయన పిలుపునిచ్చారు. మరో 24 గంటల్లో దేవన్నపేట పంప్‌హౌస్ మోటర్లు ఆన్ చేసి దేవాదుల నీరు వదలకపోతే రైతుల పక్షాన నిలిచి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ ధర్నాలు, రాస్తారోకోలు చేసేందుకు కార్యాచరణ చేపడుతామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా పాలకుర్తి, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాల రైతు సంక్షేమా న్ని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ పాలనలో రూ.1400 కోట్లు వెచ్చించి ఈ ప్రాజెక్ట్ రూపకల్పన చేసి పూర్తి చేశామన్నారు. 14నెలల కింద అప్పటి ప్రభుత్వమే పంప్‌హౌస్‌ను ప్రారంభించాల్సి ఉండగా ఎన్నికల కోడ్ మూలం గా వాయిదాపడిందన్నారు. పూర్తిస్థాయిలో అందుబాటులోని వచ్చిన ఈ పంప్‌హౌస్‌ను కేవలం పాలకులకు అవగాహన, ఆలోచన లేకనే నీరందించడం లేదని, ఫలితంగా ఆయకట్టు రైతులు లక్షల ఎకరాల్లో యాసం గి పంట నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పంటలు ఎండిపోలేదని రేవంత్‌రెడ్డి వచ్చాక మార్పు చూపిస్తున్నాడని రై తులే అంటున్నారని చెప్పారు. ఇప్పటికే సగం కంటే ఎక్కువగా పంటలు ఎండిపోయాయని మిగిలిన పంటలకైనా నీళ్లిచ్చి కాపాడాలన్నారు. దేవాదుల నీరు వదలాలని బీఆర్ఎస్ నెల రోజులుగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నదని ఎండిన అన్ని పంటలకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించేవరకూ వదిలేది లేదని స్పష్టంచేశారు. సన్నాహక సమావేశంలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్‌గౌడ్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, మాజీ ఎంపీపీ అప్పారావు, మాజీ జడ్పీ కో ఆప్షన్ ఉస్మాన్ అలీ, మాజీ వైస్ ఎంపీపీ మోహన్, మాజీ జడ్పీటీసీ భిక్షపతి, కుమారస్వామి, రాజేశ్వర్‌రావు, నాయకులు కుమార్, అశోక్, సతీశ్, గుంషావలి, రాజు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### పలుగు పార పట్టి పనితో
# ఉపాధి హామీ



2

# నవభూమి వరంగల్

అనుబంధం

26 మార్చి ,2025 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### నేటి నుంచి రాష్ట్రస్థాయి
# రైతు మేళా



**కరీమాబాద్, నవభూమి):** ఈ నెల 25 నుంచి 27వరకు వరంగల్‌లోని నక్కలపల్లి రోడ్డులో రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళా నిర్వహించనుండగా వరంగల్ కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులు ఈ మేళా ఉంటుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. 40 రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉత్పత్తులతో ప్రదర్శన, అమ్మకాలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉద్దేశ్యం, లక్ష్యాలు, విజయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పొందే వివిధ బ్యాంకు లింకేజీ పథకాలు, నిష్ణాతులైన శాస్త్రవేత్తల ద్వారా రైతులకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ పాల్గొన్నారు.

# ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్



2

# ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్



**మహబూబాబాద్ టౌన్ మార్చి 25, నవభూమి:** సమగ్ర ఇంటింటి సర్వే చేసిన ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్‌కు రెమ్యునరేషన్ తక్షణమే చెల్లించాలని టిపిటిఎఫ్ (తెలంగాణ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం) జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా ముఖ్య గణాంక అధికారి కె. విజయలక్ష్మికి టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ, గత సంవత్సరం నవంబర్ 4 నుంచి డిసెంబర్ 16 వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్‌కు ఇప్పటివరకు రెమ్యునరేషన్ చెల్లించకపోవడం దురదృష్టకరం. వారి కృషిని గుర్తించి వెంటనే చెల్లింపులు జరపాలని కోరారు. జిల్లా ముఖ్య గణాంక అధికారి కె. విజయలక్ష్మి స్పందిస్తూ, సర్వేకు సంబంధించిన బిల్లు ఇప్పటికే పంపించామని, కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా రెమ్యునరేషన్ ఇంకా ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్‌కు అందలేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవోలతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలోనే చెల్లింపులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీరోలు మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, వెంపటి విజయరాజ్, పి. రమేష్, రహీముద్దీన్, అమితాబ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సహాయంతో స్పందించిన జిల్లా వైద్యాధికారి

## జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేత

## జిల్లా వైద్యాధికారి కే.మల్లిఖార్జున రావు

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 25** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రఘునాథపల్లి మండలంలో ఆరోగ్య ఉప కేంద్రం నిడిగొండ గ్రామ యందు పనిచేయుచున్న ఆశా కార్యకర్త మహేశ్వరి ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక%శీ%గామరణి%శీ%చినారు. ఆకుటుంబాన్ని మానవతా దృక్పథంతో మంగళవారం ఆర్థిక సహాయ%శీ%తో ఆదుకోవడం జరిగినదనీ. జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్, కే.మల్లిఖార్జున రావు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రఘునాథపల్లి కేంద్ర సిబ్బంది ఆశావర్కర్లు ఐక మత్య%శీ%తో కలసి 61,000 వేలరూపాయలతో పాటు జిల్లాలో పనిచేయుచున్న ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది డాక్టర్స్,ఆశా కార్యకర్తలు వెంటనే స్పందించినారనీ తెలిపారు. ఈసంధర్భంగా సుమారు47,200వేల రూపాయలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం తరపున25,000రూపాయలు మొత్త%శీ%1,33,200 ఒక లక్ష ముప్పై మూడు వేల రెండువందల రూపాయలను మృతి చెందిన కుటుంబ సభ్యులైన భర్త సీ.హెచ్ యాదగిరికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,అదనపుకలెక్టర్లు(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ల చేతుల మీదుగా అందజేయడం జరిగిందనీ జిలా వైద్యఆరోగ్య శాఖాధికారి తెలిపారు.. అలాగే ఆకుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా మృతురాలి కూతురుకు అవుట్ సోర్సింగ్లో ఆశాకార్యకర్తగా నియమించుటకు ప్రభుత్వానికి సిఫార్స్ చేస్తానని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగినధని తెలిపారు.. మానవతా దృక్పథంతో స్పందించిన జిల్లా సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.



## రాజుపేట ఉన్నత పాఠశాలలో

# ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్

**మంగపేట, మార్చి 25(నవభూమి):** ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని పీఎంశ్రీ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో హర్యానా కల్చరల్ ఈవెంట్ ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్యానా సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వేషధారణ మరియు నృత్య ప్రదర్శనలను ఇవ్వడంవజరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బానోత్ బాలాజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ ఇన్చార్జి కొత్తపల్లి పోషన్న ,దాట్ల పద్మ,మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల చే హర్యానా వంటకాలు సంప్రదాయ వేశాధారణలతో నాట్య ప్రదర్శన చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడు తూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య సంస్కృతి, సంప్రదాయాల అవగాహన మార్పిడి వంటి భిన్నత్వం లో ఏకత్వ భావన పెంపొందించే ఏకత భావాన్ని స్వర్గీయ దేశ ఉప ప్రధాని సర్దార్ వల్ల భాయ్ పటేల్ జన్మదినం రోజు ఐన అక్టోబర్ 31,2015, కావున వారి 140వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఎం శ్రీ



జడ్పీహెచ్ఎస్ రాజుపేటలో ఏక్ భారత్,శ్రేష్టభారత్ హర్యానా సంస్కృతి సాంప్రదాయాలను వివిధ రకాల వేషాధారణలు, వివిధ రకాల నృత్యాలు, మరియు వివిధ రకాల వంటకాలతో ప్రదర్శన మరియు నాట్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులను ఉపాధ్యాయులను చిన్నారులు ఆకట్టుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు కూడా ఈ సంస్కృతి సాంప్రదాయాల వేషధారణలో పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా అమ్మదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎర్రం సుమతి మేడం ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా అనే పథకాన్ని మన భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టారు.. ఒకటే భారతదేశం, ఉన్నతమైన భారతదేశం గా అందరూ ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగంగా పాలుపంచుకోవాలని వారు కోరారు,దేశం ఉన్నతమైన భారత దేశంగా అందరూ భారత దేశంలో ఉన్నటువంటి అభివృద్ధిలో భాగంగా పాలుపంచుకోవాలి ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల స్టాప్ మెంబర్స్ దాట్ల పద్మ, చీపు రామారావు, అల్లం శ్రీనివాస్, భూక్యమహాదేవి, గుండారపు శ్రీనివాస్,బరిగల రాజయ్య, కొత్తపల్లి పోషన్న, అనుమ పావని, శివ నాగేంద్ర ప్రసాద్,వి రాజ్యలక్ష్మి,గడ్డం శ్రీనివాస్, కారం గణేష్, మద్దెల నాగమణి,, దూకుడు ప్రవీణ్ కుమార్, పాయం వీరనారాయణ,శనిగరపు జమున,, వజ్జా సుజాత,రాస మల్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పలుగు పార పట్టి పనితో ఉపాధి హామీ

- ◆ పనులను పరిశీలించిన కలెక్టర్
- ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 25** జిల్లా పాలనాధికారి. ప్రజలతో మమేక మవుతూ ఎందరికో ఆదర్శంగా నిధర్శనంగా నిలుస్తూ పలుగు,పారను చేతపట్టికూలీలతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వన్ భాషా షేక్ పనిచేశారు. జిల్లాలోని రఘునాథ పల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధి హామీ పథకం కింద ఆర్సీబీ రోడ్డు పనులను పరిశీలించారు అక్కడ జిల్లా కలెక్టర్ స్వయంగా కూలీలతో కలిసి కూలీ పని చేశారు. అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పనివేళలు, తదితరాల విషయాలను అడుగుతూ వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరాతీశారు. ఈమేరకు అధికారులు స్పందిస్తూ143 మంది ఈకూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11గంటల వరకే పని చేయాలనీ అన్నారు. రోజుకు రెండు మీటర్ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తున్నారని కలెక్టర్కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతలపుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ను పర్యవేక్షించి, అన్ని రిజిస్టర్లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని అన్నారు పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా తాగునీరు నీడతదితరమౌలికసదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్)కు గురికాకుండాసరిపడాస్వచ్ఛమైనతాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను కలెక్టర్ అందజేశారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపిడిఓ



శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రేషన్ బియ్యం స్వాధీనం



**మహబూబాబాద్ టౌన్, మార్చి 26,నవభూమి:** జిల్లా అధికారులు నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్‌లో అక్రమంగా తరలిస్తున్న సుమారు 430 క్వింటాళ్ల పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) రేషన్ బియ్యాన్ని మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్ నేతృత్వంలో సంబంధిత సిబ్బంది ఈ చర్యను చేపట్టారు.ప్రాథమిక విచారణలో, లబ్ధిదారుల కోసం ఉద్దేశించిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి, శుభ్రం చేసి, పాలిష్ చేసిన తర్వాత వరంగల్‌లోని సాయి లక్ష్మి రైస్ మిల్ ద్వారా విక్రయిస్తున్నట్లు తేలింది. జిల్లాలో ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో నిఘాను పెంచి, ప్రతి రైస్ మిల్‌ను తనిఖీ చేస్తున్నాం. అక్రమ రవాణా లేదా వ్యాపారం జరిగితే సంబంధిత వారిపై చర్యలు తప్పవని అధికారులు తెలిపారు. శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసు నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ తనిఖీల్లో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు. పిడిఎస్ సరఫరాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడటానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని అధికారులు స్పష్టం చేశారు.

# కలెక్టరేట్ కార్యాలయం ముందు చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 25** ఎండల తీవ్రత అధికంగా ఉన్న తరుణంలో ప్రజలు చలివేంద్రాలను వినియోగించుకొని దాహార్తిని తీర్చుకోవడంలో భాగంగా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యచే నిర్వహించిన చలి వేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్కు వచ్చే అర్జీదారులు, సందర్శకులు వేసవి తాపం నుంచి సేద తీరేందుకు వీలుగా ఈచలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు..ప్రజలంతా ఈచలివేంద్రాన్ని వినియోగించుకొని దప్పికను తీర్చుకోవాలని కోరారు. అనంతరం ప్రజలకు కలెక్టర్ చేతుల మీదుగా మంచినీటిని అందజేశారు. ఈకార్య క్రమంలో డీఆర్డీఏ వసంత, ఎల్డీఎం శ్రీధర్, సమాఖ్యమహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఆపదలో అన్నా అంటే

# ఆయన అడుగు ముందుకే

- ఏ గడపకు బాధ వచ్చిన ఆయన సొంత కష్టంగా భావించే పరుపాటి శ్రీనివాస్ రెడ్డి
- నిలువెత్తు నిస్వార్థానికి నిదర్శనంగా ప్రజలతో మమేకమైన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి







**రాయపర్తి మార్చి 25(నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మరియు ప్రజల వ్యక్తిగా ఎలాంటి ఆపదలోనైనా నేనున్నానంటూ ముందుకొచ్చే పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేసే సేవలు దినదినానికి తన సేవలు రాష్ట్రస్థాయిలో చాలామందికి ఆపదలో ఆపద్బాంధవుడిగా ఆదుకుంటూ ప్రజల అభిమానాన్ని పొందుతున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎలాంటి ఆపదలోనైనా రాత్రి అనక పగలనక తన బృందంతో దూరమనగా దగ్గర అనక ప్రతి చోటికి ఆపదలు తెలుసుకొని పరుపాటి శ్రీనివాస్ రెడ్డిని ప్రజలందరూ అభినందిస్తున్నారు . కష్టాల్లో ఆపద్బాంధవుడుగా కొలుస్తున్నారు ముఖ్యంగా ఈ రోజు రాయపర్తి మండల కేంద్రంలో రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐత కుమార్ కుమారుడు ఐత షారుణ్ కుమార్ అనారోగ్యం తో వరంగల్ ఎంజీఎంలో హాస్పిటల్‌లిలో చికిత్స పొందుతుండగా వారిని హాస్పిటల్‌లో పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ నుండి 6000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన.ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగారాయపర్తి మండల కేంద్రంలో కాస్రబోయిన సాయమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాయపర్తి మండల కేంద్రంలో మహబూబ్ నగర్ గ్రామం మాజీ సర్పంచ్ ఉండటి సురేష్ భార్య కు ఇటీవల అనారోగ్యం తో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన.. ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి ,పూస మధు, శ్రీధర్. అష్రాఫ్ అలీ స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,పార్టీ ముఖ్య నాయకులు ఎండీ అక్బర్, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్ పార్టీ ముఖ్య నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, ఎల్లస్వామి, ఉపేందర్,, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, చందు సతీష్ గబ్బేట యాకయ్య, కోలా సంపత్, ఐత రాజు, ఐత రవి, పిరని రవీందర్, పిరని రాజు తదితరులు పాల్గొన్నారు.




# పాలకుర్తి బస్టాండ్ అభివృద్ధికై మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**పాలకుర్తి నవభూమి మార్చి 25** హైదరాబాద్: రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని క్యాంపు కార్యాలయంలో,పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బస్టాండ్ అభివృద్ధికై మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల తెలంగాణ శాసనసభ సమావేశాల్లో పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ సమస్యపై ప్రస్తావించారు. ప్రాంత ప్రజలు గణనీయంగా ప్రయాణించే పాలకుర్తి బస్టాండ్ తగిన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ అభివృద్ధి అవసరం ఉందని అసెంబ్లీలో సమర్థంగా మాట్లాడగా,ఇదే అంశంపై దృష్టి పెట్టి రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని,ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి బస్టాండ్ అభివృద్ధి అంశాన్ని మంత్రికి వివరించగా, మంత్రి సానుకూలంగా స్పందించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యన్నారాయణ, దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.



# భక్తుల ఇంటింటికి భద్రాద్రి దేవస్థాన తలంబ్రాలు

### జిల్లా కలెక్టర్, రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 25** జనగామ ఆర్టీసీ డిపో లాజిస్టిక్(కార్గో)ద్వారా భక్తుల ఇంటి%శీ%టీకి భద్రాద్రి దేవస్థాన ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణం తలంబ్రాలను కేవలం రూ.151లకే అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు కలెక్టరేట్ కార్యాలయంలో శ్రీసీతారామ చంద్రస్వామి కళ్యాణ పోస్టర్ని ఆర్టీసీ అధికారుల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భక్తులు జనగామ బస్టాండ్ ఆవరణలో ఉన్న కార్గో లాజిస్టిక్లో బుక్ చేసుకోవాలని కోరారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి తెలియజేస్తూ మరిన్ని వివరాలకు 9154298762ను సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలోఆర్టీసీఅధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి పరామర్శ

### పాలకుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మాచర్ల సారయ్య



**పాలకుర్తి నవభూమి మార్చి 25** జనగామ జిల్లా పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన, పద్మశాలి కుల బాంధవుడు పోగు చిరంజీవి, వెంకటేశ్వర్లు, తల్లి సోమవారం సాయంత్రం మరణించగా, విషయం తెలుసుకున్న, పాలకుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మాచర్ల సారయ్య, పద్మశాలి ముఖ్యులతో, కలిసి సోమవారం భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణపురం గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు వాసుదేవ్ మండల పద్మశాలి సంఘం నాయకులు కృపాకర్, మాచర్ల పుల్లయ్య, బైరు భార్గవ్, పోగు ఆంజనేయులు, కాటబత్తి సోమేశ్వర్, కామారపు సత్యనారాయణ, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలానికి పాదయాత్ర

**మహాముత్తారం మార్చి25 నవభూమి:** మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి భక్తులు హనుమాన్ మాల ధరించి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి కాలినడకన బయలుదేరి వెళ్లారు. వారిలో రామగిరి రాజు(టెంట్ హౌస్), పోలసాని రాజు, చీపురు బుచ్చయ్య, ఇస్లావత్ కిషన్, కోడి లక్ష్మణ్ లు ఉన్నారు.



# క్యాన్సర్ బాధితున్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు





**కాటారం,మార్చి 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వాయి పేటకు చెందిన నితిన్ హైదరాబాద్ లోని ఆసుపత్రిలో క్యాన్సర్ తో బాద పడుతు చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి మానవత్వాన్ని చాటుకున్నాడు. నితిన్‌తో మాట్లాడిన సమయంలో,తాను మంచి క్రికెటర్ కావాలనుకున్నానని,ఒక క్రికెట్ కిట్ ఇప్పించమని అడగడంతో మంత్రి శ్రీధర్ బాబు కంటతడి పెట్టు కోవడం చాలా బాధాకరం. ఒకవైపు ప్రాణాంతక వ్యాధితో బాధ పడుతున్నప్పటికీ,నితిన్ క్రీడలపై ఉన్న ఆసక్తిని,ఆశను చూడటం ఎవరికైనా కష్టంగానే ఉంటుంది. మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి క్రికెట్ కిట్ తెప్పించి నితిన్ కోరికను తీర్చడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనం. ఇలాంటి చర్యలు బాధితులకు ఎంతో మనో ధైర్యాన్నిస్తాయి. నితిన్ త్వరగా కోలుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఒక ప్రజాప్రతినిధి ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడం,వారికి అండగా నిలవడం నిజంగా అందరికీ స్ఫూర్తిదాయకం అని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన డాక్టర్ సిద్దార్థ్ రెడ్డి

### జిల్లా కలెక్టర్, ఆదేశాల మేరకు పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సిద్ధార్థ్ రెడ్డి

**పాలకుర్తి నవభూమి మార్చి 25** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరం నిర్వహించినట్లు పిహెచ్ సి వైద్యాధికారి సిద్ధార్థ్ రెడ్డి తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 45మందికి కంటి శుక్లము ఉన్నట్లుగా గుర్తించి, వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం సికింద్రాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ్ రెడ్డి మాట్లాడుతూ..పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఉచితంగా ఆపరేషన్ చేసి, మందులు, భోజనం, రవాణా ఖర్చులు భరించనున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు, ఉప వైద్యాధికారి డాక్టర్ సుధీర్ ఆదేశాల మేరకు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, ఆప్తాలిమెక్ ఆఫీసర్ ఆకుల రాజన్న గౌడ్, సిహెచ్ఓ రమణమ్మ, పిహెచ్ఎన్ లిల్లీ డేబోరా, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# దామెర పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ సన్ ప్రీత్ సింగ్




**దామెర నవభూమి :** దామెర పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను సీపీ పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది వివరాలతో పాటు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలకు సంబంధించి కేసులు నమోదు, గొడవలపై ఆరా తీశారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలని, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని స్టేషన్ అధికారికి సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, ఏఎస్పీ ప్రస్తుతం దామెర స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఏ.ఏస్పీ మనన్‌భట్, పరకాల ఏసీపీ సతీష్‌బాబు, పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, ఎస్సై కొంక అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎడ్ల బండిని ఢీకొట్టిన ఆటో: తొమ్మిది మందికి గాయాలు



**ములుగు నవభూమి :** జిల్లాలోని వెంకటాపురం నూగూరు మండలం పాత్రపురం వద్ద ఎడ్ల బండిని ఆటో ఢీకొనడంతో తొమ్మిది మంది గాయపడ్డారు. ఇందులో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ఆరుగురుకి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే..మండలంలోని ఎదిర గ్రామం నుంచి 15 మంది కూలీలతో వీఆర్కే పురం గ్రామానికి వస్తున్న ఆటో పాత్రపురం గ్రామం వద్ద ఎడ్ల బండిని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. గాయపడ్డ వారిని మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తీవ్ర గాయాలైన ముగ్గురిని ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆర్ట్స్ కాలేజీ అధ్యాపకుడు హరి కుమార్‌కు సంస్కృత రత్న పురస్కారం

**హనుమకొండ నవభూమి :** ఆర్ట్సకాలేజీలో సంస్కృత విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న వేదాంతం హరికుమార్‌కు విజయవాడలోని విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతరత్న ఉగాది పురస్కారం-2025 పురస్కారాన్ని ఇటీవల అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనను ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతితో పాటు పాటు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది హరికుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ కాలేజీల్లో పనిచేసే అధ్యాపకులు సాహిత్యకళా రంగాలలో మంచి ప్రావీణ్యత కలవారు ఉన్నారన్నారు. నిరంతరం పరిశోధనపై దృష్టి కేంద్రీకరించాలని, పనిచేసుకుంటూ వెళితే ఇలాంటి పురస్కారాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో పుల్లా రమేష్, శ్రీధర్ లోథ్‌కుమార్, కనకయ్య, శ్రీదేవి, చందులాల్, శ్రీనివాస్, ఆదిరెడ్డి పాల్గొన్నారు.



